# సంగమయుగంలో బాబా మరియు బ్రాహ్మణులు సదా వెనువెంట ఉంటారు ......21-1-83

అనంతమైన సేవకి నిమిత్తం చేసే బాప్‌దాదా తన స్నేహి పిల్లలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు బాప్‌దాదా తన కుడిభుజాలకు షేక్‌హ్యాండ్ (కరచాలనం) ఇవ్వడానికి వచ్చారు. షేక్‌హ్యాండ్ ఇవ్వడానికి ఎంత సమయం పడుతుంది? అందరు షేక్‌హ్యాండ్ ఇచ్చారా? అందరు ధృఢసంకల్పం చేసుకుని సత్యమైన ప్రియునికి ప్రేయసీలుగా అయితే అయ్యారు. అప్పుడే విశ్వసేవా కార్యం సంభాళించడానికి నిమిత్తంగా అయ్యారు. ప్రతిజ్ఞ పక్కాగా ఉన్న కారణంగానే బాప్‌దాదా కూడా ప్రతిజ్ఞ నిలుపుకోవలసి వచ్చింది. ప్రతిజ్ఞ పూర్తి అయ్యింది కదా! అందరికంటే సమీపంగా ఉండే భగవంతుని స్నేహితులు ఎవరు? మీరందరు భగవంతుని అతి సమీప స్నేహితులేనా! ఎందుకంటే సమాన కర్తవ్యంలో ఉన్నారు. ఎలా అయితే బాబా అనంతమైన సేవాధారియో అదేవిధంగా చిన్నవారైనా, పెద్దవారైనా మీరందరు కూడా అనంతమైన సేవాధారులు. ఈరోజు విశేషంగా చిన్న చిన్న స్నేహితుల కోసం వచ్చాను. ఎందుకంటే చిన్నవారైనా పెద్ద బాధ్యత తీసుకున్నారు కదా! అందువలనే చిన్న స్నేహితులు ఎక్కువగా ఇష్టమనిపిస్తున్నారు. ఇప్పుడిక నిందించడంలేదు కదా! మంచిది. (ఏదైతే ప్రతిజ్ఞ చేసారో అది నిలుపుకోవాలి అని అక్కయ్యలు పాట పాడారు).

బాప్‌దాదా అయితే సదా పిల్లల యొక్క సేవలోనే నిమగ్నమై ఉంటారు. ఇప్పుడు కూడా వెంట ఉన్నారు మరియు సదా వెంట ఉంటారు. కంబైండ్‌గా (కలిసి ఉండటం) ఉంటే కంబైండ్‌ని ఎవరైనా వేరు చేస్తారా? ఈ ఆత్మిక దంపతుల స్వరూపం ఎప్పుడు ఒకరి నుండి ఒకరిని వేరు చేయదు. ఎలాగైతే బ్రహ్మాబాబా మరియు దాదా కంబైండ్‌రూపం వారిని ఎవరైనా వేరు చేయగలరా? బాబాని అనుసరించే శ్రేష్ట బ్రాహ్మణాత్మ మరియు బాబా కంబైండ్‌రూపం. ఈ రావటం మరియు వెళ్ళటం అనేది డ్రామాలో డ్రామా. అనాది డ్రామానుసారం అనాది కంబైండ్‌రూపం అనేది సంగమయుగంలో తయారైపోయి ఉంది. ఎప్పటి వరకు సంగమయుగం ఉంటుందో అప్పటి వరకు బాబా మరియు శ్రేష్టాత్మలు సదా వెంటే ఉంటారు. అందువలన ఆటలో ఆట అనుకుంటూ నాట్యం చేయండి, పాటలు పాడండి, నవ్వుకోండి, మనోరంజనంగా ఉండండి కానీ కంబైండ్ రూపాన్ని మర్చిపోకండి. బాప్‌దాదా అయితే మాష్టర్ శిక్షకులను చాలా శ్రేష్ట దృష్టితో చూస్తారు. బ్రాహ్మణాత్మలందరు శ్రేష్టమైనవారే కానీ ఎవరైతే మాష్టర్ శిక్షకులుగా అయ్యి తమ హృదయంతో, ప్రాణంతో, ప్రేమతో రాత్రి, పగలు సత్యమైన సేవకులు అయ్యి సేవ చేస్తారో వారు విశేషంలో విశేషం మరియు ఆ విశేషంలో కూడా విశేషమైనవారు. మీ యొక్క ఈ స్వమానాన్ని జ్ఞాపకం ఉంచుకుని సంకల్పం, మాట మరియు కర్మలోకి రండి. మేము నయనాల వెలుగు, మస్తకమణులం, విజయీమాలలో మణులం మరియు బాబా యొక్క పెదవులపై చిరునవ్వు మేమే అని సదా ఇదే జ్ఞాపకం ఉంచుకోండి. నలువైపుల నుండి వచ్చిన చిన్న చిన్న మరియు పెద్ద స్నేహితులు మరియు ఎవరైతే వచ్చారో వారందరికీ పేరు పేరున ప్రియస్మృతులు స్వీకరించండి. క్రింద కూర్చున్నా, పైన కూర్చున్నా క్రింద ఉన్నవారు నయనాలలో ఉన్నారు, పైన కూర్చున్నవారు నయనాల ఎదురుగా ఉన్నారు. ఇప్పుడు ప్రతిజ్ఞ నిలుపుకున్నాను. స్నేహితులందరికీ, సహయోగులందరికీ ప్రియస్మృతులు మరియు నమస్తే.


Created by Universal Document Converter